# అరుంధతి

డా॥ పి.జె.ఎం.సావిత్రి



లక్ష్మీం, క్షీరసముద్ర రాజ తనయాం! శ్రీరంగధామేశ్వరీం!

దాసీ భూత సమస్త దేవవనితాం లోకైక దీపాంకురాం!....

వంట ఇంటి దేవుని మందిరం నుండి స్పష్టంగా, శ్రవణానందకరంగా వినబడుతున్నాయి పూజామంత్రాలు రామశాస్త్రిగారి నోటి నుండి.

ఇంకా పూర్తిగా తెల్లవారలేదు.

కాకులు, 'కావు కావు' మంటూ 'కవళం' కోసం పరుగులిడుతున్నాయి. అప్పుడే వస్తున్న వెలుగులో భూమాత బాలింతరాలై కన్నట్టుగా తూరుపు దిక్కున రక్తసిక్తమైన రంగులు ప్రసరిస్తున్నాడు సూర్య భగవానుడు.

అందరికీ తెల్లవారింది! కానీ రామశాస్త్రిగారి భార్య అనసూయకు, కూతురు అరుంధతి, వీళ్ళిద్దరికీ మాత్రం ఇంకా తెల్లారలేదు. ఒకవేళ తెల్లారిందని లేచినా 'వారిద్దరికీ రామశాస్త్రిగారి పూజా కార్యక్రమము అయ్యేంత వరకు వంట ఇంట్లోకి ప్రవేశంలేదు. కాఫీ, టిఫిన్ కనీసం మంచి నీళ్ళు అయినా ఆ తర్వాతే! ఎలాగూ నిద్ర లేచినా ప్రయోజనం లేదు కాబట్టి దొరికిందే సమయంగా మత్తుగా నిద్రపోతూ ఉంటారు, తల్లీ కూతుళ్ళూ.

రామశాస్త్రిగారి పూజ అయిపోయింది!

"ఒసేయ్! అనూ! అమ్మా! అరుంధతీ! ఇక లేవండి నా పని అయిపోయింది లేచాక ముఖం కడుక్కొని నన్ను పిలిస్తే మీకు కావల్సినవి అందిస్తాను. పూజా మందిరం వైపు వెళ్ళి నైవేద్యాలు ముట్టుకోకండి! ఇంకా మడి బట్టలూ, అవీ ముట్టుకో వద్దు తెల్సిందా!"

అనసూయమ్మకు కోపం వచ్చింది! 'కస్సు' మంటూ లేచింది! "ఆ!! తెలుస్తూనే వుంది లేవయ్యా! రోజూ చెప్పేదే కదా 'ఈ భాగోతం' ఎప్పుడూ, మడి, మంత్రాలు, తంత్రాలు తోనే మా బ్రతుకులు బండలు చేశావు!' తాగడానికి తీర్థాలు, తినడానికి నైవేద్యాలు, వినడానికి మంత్రాలు, తప్ప ఈ ఇంట్లో ఇంకేమి ఉన్నాయి కనక? ఒక సంసారము లేదు, చట్టు బండలు లేదు నీ ముఖానికి! బావిలో కప్పలా బ్రతుకుతూ ఉంటావు.

ఇలా మా గొంతు కొయ్యకపోతే, అసలు పెళ్లి చేసుకోకుండా ఆ దేవుని ముందే కూర్చుని జపం చేసుకోక పోయావా? మంచి 'బ్రహ్మచారి' వన్న పేరైనా వచ్చేది! అవ్వ! ఒక-సరదా లేదు! షికారు లేదు! ఎక్కడైనా ఉందా ఇది? భార్య చేతి వంట తినవు! కూతురి చేతి వంట తినవు! కనీసం పిల్ల మంచి చెడూ కూడా చూడవు. ఎవ్వరినీ ముట్టుకోవు! నీ మడి తగలబడిపోను!! అందరూ నవ్విపోతున్నారు! నిన్ను చూసి." అంది అనసూయ మెటికలు విరుస్తూ.

"అనసూయా! ఇప్పుడు నిన్ను నేనేమన్నానని? అంత కోపం నీకు! ఎవరైనా నవ్విపోతే పోనీ. అసలు వాళ్ళు నవ్వేది నిన్నూ, నీబ్రతుకునూ చూచి,

చేయమంటావు? నీకు చెప్పుకోవడానికి మడి, ఆచారం తప్ప ఘనరేమీ మిగల్లేదు. ఎవరో ఒకర్ని చూసి దానికి కట్టబెడతామనుకావీ, దాన్ని గురించి నీవేమీ బెంగపెట్టుకోనవసరం లేదు! ప్రొద్దుటే మొదలెట్టావు నీ రామాయణం!


పాపం! రామశాస్త్రిగారు చాలా పెద్దమనిషి. మెతక స్వభావం, పాపభీతి, దయాగుణం, ధర్మ చింతన, ఆధ్యాత్మికత, ఆయనకున్న సుగుణాలు.... కాబట్టే! అంత చెడ్డదైన అనసూయను కూడా ఏమీ అనలేక భార్యగా భరిస్తూ అసమర్థుడిగా ముద్ర వేయించుకున్నారు.

ఇక అనసూయ పెద్దవాళ్ళ గురించి పెళ్ళి చేసుకుందిగానీ, తనగురించి కాదు. ఈ రోజుల్లో శారీరక సుఖం కావాలనుకుంటే అది అంగడి సరుకు! ఎక్కడబడితే అక్కడే దొరుకుతుంది. దాన్ని గురించి జీవితాంతం ఒకరి క్రింద బానిస బ్రతుకు బ్రతక కూడదనేది ఆవిడ సిద్ధాంతం! మొగుడనే వాడిని మొలకు కట్టుకునే మొల త్రాడులా ఉంచుకోవాలి కానీ, కొరడా ఝుళిపించి పెత్తనం చెలాయించే అధికారాన్ని వారికి ఇవ్వకూడదనే సిద్ధాంతాన్ని తుచ॥ తప్పకుండా అమలు చేస్తుంది అనసూయ!

అందుకే రామశాస్త్రిగారు చెప్పినంత కాలం చెప్పి చూశారు. ఆ తర్వాత ఇక లాభం లేదనుకుని అచ్చోసిన ఆంబోతులా వదిలేశారు! అటు అనసూయ పుట్టింటి వాళ్ళు కూడా ఆమె నోటికి దడిసి రావడం మానేశారు.

చివరకు అనసూయ కూతురు 'అరుంధతి' కూడా ఆ అమ్మమాటే! అమ్మబాటే!! అంతా అమ్మ తోటే!!

"అమ్మా ఏమిటే ప్రొద్దున్నే గొడవ? ఇంట్లో సరిగ్గా నిద్ర కూడా పోనివ్వరుగదా!" విసుక్కుంది అరుంధతి.



## పూర్ గ్రేసీ

'లగాన్' చిత్రంతో బాలీవుడ్‌లో ప్రవేశించిన గ్రేసీ సింగ్‌పై తెలుగు ప్రేక్షకులు యథావిధిగా తమ అభిమానాన్ని అందించారు. తొలి చిత్రం సూపర్ హిట్ అవడంతో గ్రేసీసింగ్‌కు తెలుగు చిత్రంలో పుష్కలంగా అవకాశాలు లభిస్తున్నాయి. శ్రీకాంత్, మోహన్‌బాబుల సరసన హీరోయిన్‌గా 'తప్పు చేసి పప్పు కూడు' చిత్రంలో నటించింది. మంచి ఫామ్‌లో ఉన్న గ్రేసీ హఠాత్తుగా ఇదే తెలుగులో తన ఆఖరి చిత్రం అని చెబుతోంది. తెలుగులోనే సెటిలవుతాను అని స్టేట్‌మెంట్ ఇచ్చిన గ్రేసీ ఉన్నట్లుండి ఇలా నిర్ణయం మార్చుకోవడానికి కారణం అడిగితే 'భాషా సమస్య' అని చెబుతోంది. భాష రాని సినిమాల్లో నటించడం కష్టంగా ఉందట. ముంబాయి నుండి రోజుకొక హీరోయిన్ దక్షిణాదికి వస్తున్న సమయంలో గ్రేసీ ఈ విధంగా మాట్లాడటానికి అసలైన కారణం అది కాదని, గ్రేసీ సింగ్‌కు బాలీవుడ్‌లో తుషార్‌కపూర్‌లాంటి యువ హీరోలతో నటిస్తుంటే, తెలుగులో మాత్రం సీనియర్ నటులతో మాత్రమే నటించే అవకాశాలు లభిస్తున్నాయని గ్రేసీ నిరాశకు గురై మళ్ళీ బాలీవుడ్‌కి వెళ్ళిపోతోంది. (వయస్సు ముదిరిన తరువాత సినిమాల్లోకి వస్తే ఇలాగే ఉంటుంది.)

నీసంగతి ఎవరికి తెలియదు. ఏదో బీదవాళ్ళు కదా! అని ఎప్పుడో పాత రోజులు కాబట్టి క్షాణీ కట్నం లేకుండా కట్టబెట్టారు నిన్ను నాకు. ఏదో అందంగానే ఉన్నావని భ్రమపడి నిన్ను పెళ్ళి చేసుకుంటే, పెళ్ళయిన రెండేళ్ళకల్లా ఒక ఆడపిల్ల పుట్టిందనే జ్ఞానం కూడా లేకుండా ఊరిమీద పడి చెడు తిరుగుళ్ళు తిరిగి మన కుటుంబానికే అపవిత్రతను అంటగట్టావు. ప్రాణానికంటే విలువైన మానాన్ని డబ్బు సంపాదనకు ఎఱగాపెట్టావు. ఈ రోజు పిల్లకి పెళ్ళీడు వచ్చినా నీ బుద్ధి మారలేదు. భర్తగా నా మాటకు విలువలేదు. అటు నీ పుట్టింటి వాళ్ళ మాట కూడా లెఖ్ఖ చేయవు. మాట మాట్లాడితే నాపై విరుచుకుపడిపోతున్నావు. నీతో తెగతెంపులు చేసుకుని అల్లరిపాలై పరువు పోగొట్టుకోవడం నాకు ఇష్టం లేదు! అందుకే అన్నీ కడుపులో పెట్టుకొని భరిస్తున్నాను."

"ఏం చెయ్యమంటావయ్యా! నీ పూజలతోనూ, బ్రాహ్మణార్థాలతోనూ బ్రతుకు గడుస్తుందా? నీ అరకొర సంపాదనతో పట్టెడు అన్నం కూడా కరువైపోయిన రోజుంది! ఇదిగో! ఈ పిల్ల ముండ కడుపున పడ్డాక కూడా మన పరిస్థితిలో మార్పు లేదు! ఏం చేయాలో అర్థం కాక డబ్బు కక్కుర్తికి మనసు చంపుకున్నాను. అయినా నేను పల్లిగ్గా నల్గురికి తెలిసే విధంగా ఏ తప్పూ చేయడం లేదు!


అనసూయా! తప్పు అనేది తెలిసేట్టు చేసినా, తెలియకుండా చేసినా తప్పేనే! పస్తులున్నా పవిత్రత ముఖ్యమే! చీరలు, నగా, నట్రా వీటిపై ఆశతో నీవు అంగడి బొమ్మగా మారావు. నీతోపాటు అభం, శుభం తెలియని పిల్లను కూడా పాడుచేసేట్టుగా ఉన్నావు.

మనము సద్బ్రాహ్మలమే! సనాతనమైన ఆచారాలు పాటించడం మన విధి! నేను చెప్పేది విని ఇప్పటికైనా నీ నీతి మాలిన ఆలోచనలను మానుకుని ఇంటిపట్టున ఉండి దాని పెళ్ళి గురించి ఆలోచించు" రామశాస్త్రిగారి కళ్ళ వెంట అశ్రుధారలు!!

"ఓహో! చెప్పొచ్చావు లేవయ్యా! మహ బాగ! నీ సంపాదనలో ఏం మిగిలిందని? దాని పెళ్ళి

## భారీగా తయారైన భూమిక

అసలే బొద్దుగా ఉండే బూరెబుగ్గల భామ భూమిక ఇప్పుడు మరింత లావుగా తయారయింది. ఇటు తెలుగు, అటు తమిళ ఇండస్ట్రీలో మంచి డిమాండ్ ఉన్న భూమిక ఇలా వొళ్ళు పెంచేసుకుంటే సినిమాలు వదులుకోవాల్సిందే అంటున్నారు పరిశ్రమలోని ప్రముఖులు. సీనియర్ హీరోలతో నటిస్తూ ప్రేక్షకులను అలరిస్తున్న భూమిక ఇలా హఠాత్తుగా తెరమరుగైతే ఎలా అని ఆమె అభిమానులు వాపోతున్నారు. (లావు తగ్గమని భూమికకు చెప్తే పోలా?)



"అమ్మా! అరుంధతీ లేమ్మా ఎండబడుతోంది! ఈ ఇంట్లో మనిద్దరికీ పడుకునే స్వేచ్ఛ కూడా లేదు" అంటూ మూతి విరిచింది అనసూయ!

ఆ రోజు రాత్రి ఆ వూర్లో "బొమ్మలాట" ప్రదర్శిస్తున్నారు. అందరూ, బయట రోడ్డు మీద ఆక్రమించి మంచాలు వేసుకుని మరీ చూస్తున్నారు. ఇంకా, నేల మీద, అరుగులమీద, రచ్చబండ మీద, పిట్ట గోడల మీద, చెట్టు కొమ్మల మీద కూర్చుని అంతా తిలకిస్తున్నారు.

ఆ "తోలు బొమ్మలాట"లో, వింత, వింత రంగులు కలిగిన తోలు బొమ్మలను, వ్యంగ సంభాషణలతో విపరీతార్థాల మాటలతో రంజుగా ఆడిస్తున్నారు ఆటగాళ్ళు. మధ్య మధ్యలో అర్ధ నగ్నపు బొమ్మల అర్ధాంతర ఆగమనంతో వాటి అంగాగ ప్రదర్శనతో, 'శంఖం' లాంటి కంఠంనుండి ఎటువంటి 'శంకా' లేకుండా బూతు సాహిత్యాన్ని వినిపిస్తున్నారు. ఆటగాళ్ళు మరీ రెచ్చిపోయి పాడుతున్నారు!

ప్రేక్షకులంతా, కథాగమనం కంటే ఈ ప్రత్యేకమైన సీన్లనే శ్రద్ధగా చూస్తున్నారు. వారి ప్రతి స్పందన బాగుంది. ఆ శృంగార సాహిత్య శబ్ద ప్రతిధ్వనిలో కాలగమనాన్ని కూడా మర్చి పోయినట్లున్నారు జనం.

అక్కడే రోడ్డు ప్రక్క మంచంమీద కూర్చుని తదేకంగా చూస్తున్న అనసూయ, అరుంధతిల ఆనందానికి అంతులేదు! యుక్తవయస్సులో ఉన్న అరుంధతి యుక్తా యుక్తములు మరచి దానిలో లీనమై 'ఆహా! మనసునే ఆనందపరచి అదుపు తప్పించేంత శక్తి ఉన్న ఈ శృంగార సాహిత్యాన్ని వారివద్ద నుండి నేర్చుకుంటే బాగుండు' అనుకుంది. అంతకు ముందెన్నడూ చూడని ఈ తోలు బొమ్మలాట మనస్సులో నాటుకుపోయి, ఆ బొమ్మలను ఆడించడం కూడా నేర్చుకుంటే సరదాగా ఉంటుందని అనుకుంది.

## పాయసం పద్యాలు

### ది గ్రేట్ బాపూ!

ఏ మహాత్తుందో ఏమో గాంధీ
నువ్వు వేసిన 'బీజం' నాందీ
అస్తమించని 'తెల్ల' రాజ్యాన్ని సైతం
పోరాటమై 'గుండెలు' చీల్చివేసింది!

### యాక్టింగ్

అధికారం ముందు ప్రదర్శించు
అతి వినయం ఎత్తులన్నీ జిత్తులే!
అవకాశం, ఆర్థికం పొందుటకై
వేసే వేషాలే ఇవి, పై పై ఎత్తులే!!

### స్వార్థ మానవుడు!

నేటి చదువులు 'కమర్షియల్'
నేటి భావాలు 'ఎమోషనల్'
నేటి బంధాలు 'ఆర్టిఫిషియల్'
నేటి మనిషి 'ఫిగర్ ఆఫ్ సెల్ఫిష్'!

**- పాయసం సుబ్రహ్మణ్య మహర్షి**

దూరంగా నిలబడి చూస్తున్న రామశాస్త్రిగారు. శివ! శివా!! అంటూ చెంపలు వేసుకుని వినలేక విసుక్కుంటూ వెళ్ళిపోయారు. ఎప్పుడూ, శ్రీకృష్ణ రాయభారాలు, బ్రహ్మంగారి నాటకాలు, వగైరా చూచి, చూచి, విసుగెత్తి పోయిన జనం చాలా రిలీఫ్‌గా ఫీలవుతున్నారు. ఈ బొమ్మలాట వారికి మంచి ఆసక్తిగా ఉంది.

"అమ్మా!" పిలిచింది అరుంధతి.

"అమ్మా! ఈ బొమ్మలాట చాలా బాగుందే. నాకు కూడా నేర్చుకోవాలని ఆసక్తిగా ఉంది. అది కూడా కళే కదా! ఏమంటావు!" అడిగింది అరుంధతి.

"తప్పు! అరుంధతీ! ఇలాంటివి మనం చూచి ఆనందించాల్సిందే కానీ నేర్చుకోవడానికి బాగుండదు. అయినా అది మనకెందుకు? అడిగింది అనసూయ.

"అమ్మా! నాకు ఆసక్తిగా ఉంది కాబట్టి అడిగాను. నేర్చుకుంటే డబ్బు సంపాదన కూడా ఉంటుంది కదా? మరి నీకెందుకు అభ్యంతరం?"

"అరుంధతీ! నేను చెప్పిన మాట విను. నీవు చిన్న పిల్లవుకాదు. పెళ్ళీడుకొచ్చావు. ఇలా బొమ్మలాట వాళ్ళవెంట, డ్రామావాళ్ళ వెంట తిరిగితే నీ జీవితం పాడవుతుంది. చక్కగా చదువుకుని మంచి ఉద్యోగం చేసుకుంటే సంఘంలో విలువ ఉంటుంది."

"అదేంటమ్మా! నీవు కూడా విలువల గురించి మాట్లాడుతున్నావు? అవన్నీ మనమెప్పుడో గాలికి వదిలేశాం కదా?"

"అరుంధతీ! నా సంగతి వేరు! నేను అంతా తెల్సుకుని తెలివితెచ్చుకునే సరికే నా బ్రతుకు తెల్లారిపోయింది! నా జీవితం గమ్యం చేరడానికి నాకు ముళ్ళ బాటే దొరికింది. ఆ బాట నీకు వద్దు."

"సర్లేమ్మా! నీవెప్పుడూ ఏపనీ చేయనివ్వవు. అంటూ మూతి ముడుచుకుని కూర్చుంది.

తల్లి నేతృత్వంలో అరుంధతికి క్రమ శిక్షణ లేదు. విచ్చల విడి శృంగార సాహిత్యమంటే మక్కువ. ఎన్నోసార్లు తన మనస్సు అదుపు తప్పి, శరీరం వశం తప్పి ఎవరికో అర్పించుకోబోయే సందర్భాలలో తండ్రి అడ్డు తగిలాడు కాబట్టి సరిపోయింది. లేకుంటే అరుంధతి బ్రతుకు కుక్కలు చింపిన విస్తరి అయ్యేది.

బొమ్మలాట ముగిసింది! వారి బిచానా సర్దుకుంటున్నారు. అందరూ ఆనందంగా వారివద్దకు వెళ్ళి తలా ఒక ఐదూ, పది ఇచ్చి వస్తున్నారు. శక్తి ఉన్నవాళ్ళు కొంచెం ఎక్కువే ఇస్తున్నారు.

ఆ అవకాశం కోసం ఎదురు చూస్తున్న అరుంధతి కూడా అనసూయను అడిగి ఓ ఇరవై రూపాయలు తీసుకుని వెళ్ళింది! వారికి ఇచ్చి వస్తానని.

వెంట తెచ్చుకున్న మంచాలు, దుప్పట్లతో, ఎవరిండ్లకు వారు వెళ్ళిపోతున్నారు.

బొమ్మలాట 'ట్రూప్' కూడా సర్దుకుని వెళ్ళిపోయినట్లుంది! అనసూయ మాత్రం అరుంధతి కోసం కూర్చుని ఉంది. ఎంతసేపటికీ



### ప్రేమలో పడ్డ రాశి

అందాల రాశి అశోక్ స్మార్ట్ అనే తమిళ నిర్మాతను ప్రేమించిందని, పెళ్ళి కూడా చేసుకుందనే వార్తలు వచ్చాయి. అయితే రాశి తల్లి దండ్రులు వాళ్ళిద్దరినీ విడదీయడమే కాక, ఆ పెళ్ళిని అంగీకరించలేదు. దీనితో రాశి తీవ్ర నిరాశకు లోనై చైయిన్ స్మోకింగ్, లిక్కర్‌తో గడుపుతూ ఉండేది. నెమ్మదిగా ఆ దుఃఖంలోనుండి బయటపడిన రాశికి తెలుగు హీరో ఆకాశ్ జీవితం విలువను తెలియజేసాడుట. ఆకాశ్ వల్ల రాశికి ఇప్పుడు ఛాన్స్‌లు వస్తున్నాయి. ఆకాశ్ మంచి మనసుకు రాశి తన హృదయాన్ని అర్పించింది. మొదట వీరిద్దరూ స్నేహితులుగా ఉన్నప్పటికీ, స్నేహం ముదిరి ప్రేమగా మారింది. రాశి తన తల్లిదండ్రులకు తెలియకుండా ఆకాశ్‌తో రహస్యంగా ప్రేమకలాపాలు సాగిస్తోంది.

అరుంధతి రాలేదు. చాలా సేపు చూసింది.

ఏదో చెప్పారు! అరుంధతి బొమ్మలాట గ్రూప్‌తో వెళ్ళిపోయింది.

తలపట్టుకు కూర్చుంది అనసూయమ్మ! ఏం చేయాలో అర్థం కాలేదు. వారు వెంట తెచ్చుకున్న వాహనంలో ఎటువెళ్ళారో తెలియదు. తన సంగతి, తన పెంపకం సంగతి, ఊరందరికీ తెల్సు కాబట్టి తను అరచిగోల చేసి అందరితో మాటలు పడడమెందుకని కామ్‌గా ఊరుకుంది.

ఊరంతా చెప్పుకున్నారు! అరుంధతి బొమ్మలాట వాడితో లేచిపోయిందని! తెలిసి, తెలిసి, వయసొచ్చిన పిల్లను అలా తయారు చేసిందని అనసూయను అందరూ తిట్టి పోశారు.

ఏమీ పట్టించుకోని రామశాస్త్రిగారి అసమర్థతను తూర్పారబట్టారు. పోనీ! ఎవరి ఖర్మకు వారు బాధ్యులు! ఇంటికి వస్తే టయానికి ఒక ముద్ద పడేస్తా. లేకుంటే లేదు! అని సరిపెట్టుకున్నారు రామశాస్త్రిగారు! కాలం గడిచిపోతోంది! నెలలు, దొర్లినాయి.

ఒక రోజు తప్పనిసరి పరిస్థితిలో అనుకోకుండా, నిండు గర్భిణిగా ఈ రోజో, రేపో కనబోయే పరిస్థితిలో ఇంటికి వచ్చింది అరుంధతి. తండ్రి రామశాస్త్రిగారు ఏమీ మాట్లాడలేదు. ఎందుకు వచ్చావనిగానీ, ఎందుకు వెళ్ళావని గానీ అడగలేదు. ఏదో ఒక ముద్ద తనే వండి, తిని, మిగిలినదంతా ముందు గదిలో పెడితే వాళ్ళే వడ్డించుకు తింటారు. ఈపాటి దానికి రచ్చచేయడ మెందుకు? ఈ ఊర్లో తన కుటుంబం గురించి జనానికి తెలియనిదేముంది అనుకున్నాడు.

కానీ అనసూయ మాత్రం ఒప్పుకోలేదు! రామశాస్త్రిగారి అభిప్రాయాన్ని గౌరవించలేదు! తన మాట పట్టించుకోకుండా తనను కాదని ఇంట్లోంచి వెళ్ళిపోయిన కూతురి మీద కనికరం చూపించలేదు! నిండు గర్భిణిగా కనడానికి వచ్చిన తను కూతురికి ఎదురుగా కూర్చుని చాకిరీ చేసే తీరికా, ఓపికా తనకు లేదు! అందుకే ఇంట్లోంచి వెళ్ళిపొమ్మంది! ఎక్కడనుంచి వచ్చావో అక్కడికే పొమ్మంది!

తల్లిని బ్రతిమాలింది అరుంధతి! "నా బ్రతుకు బండలైపోయిందమ్మా! నన్ను క్షమించు" అని వేడుకుంది.

తల్లిమాట వినకుండా తాను ఒక్కడినే నమ్ముకుని వెళ్ళినా!! అతని నిరాదరణకు గురై చివరకు ఒళ్ళు అమ్ముకోవాల్సిన పరిస్థితి వచ్చిందని వాపోయింది! తన జీవితం కుక్కలు చింపిన విస్తరి అయ్యిందని! తన కడుపులో పెరుగుతున్న పాపానికి ఏ రూపం ఇవ్వాలో తెలియక, తల్లి తండ్రులైతే తన తప్పును మన్నించి కడుపులో దాచుకుని ఆదరిస్తారని ఇక్కడకు వచ్చానంది!

ఎంత చెప్పినా అనసూయ మనస్సు కరగలేదు. పసిడి పలుకులకు పాషాణాలు కరుగుతాయా!


అదీకాక! తన స్వేచ్ఛా జీవితానికి కూడా కూతురు గుదిబండలా తయారవుతుందని ఇంట్లో ఉండనివ్వలేదు.

"పోనీలే! అనసూయా! మన అమ్మాయిని మనం చేరదీయక పోతే మరెవరు చూస్తారు?" అన్న రామశాస్త్రిగారి మాట చెల్లుబాటు కాలేదు.

వెళ్ళిపోయింది అరుంధతి.

అరుంధతికి నొప్పులు మొదలయ్యాయి! తల్లి, తల్లితో పాటు ఊర్లో ఎవ్వరూ కూడా అరుంధతికి ఆశ్రయం ఇవ్వలేదు. ఖర్చుతో కూడుకున్న

(39వ పేజీ చూడండి)



బాధ్యతను భరించడానికి ఎవరూ సిద్ధంగా లేరు. "ఇక ఆ భగవంతుడే నాకు దిక్కు" అనుకుంటూ ఆ పూట దేవాలయం అరుగు మీదకు చేరుకుంది.

అర్ధరాత్రి దాటింది! ఎవ్వరూ అలికిడి లేదు! విపరీతమైన ప్రసవ నొప్పులతో బాధపడుతోంది అరుంధతి. అమ్మా! అయ్యో! అని కేకలు పెడుతోంది బాధతో మూలుగుతోంది.

అలాగే రెండు గంటలు గడిచింది,

ఆ గుడిలో దేవుని విగ్రహం తప్ప చుట్టు ప్రక్క మరెవ్వరూ కనపడడం లేదు అరుంధతికి. ఆ రాత్రి తెల్లవారుతోంది!

గుడిలో దీపారాధన చేయడానికి వచ్చిన పంతులు గార్కి, ఎవరో అరుగు మీద పడుకున్నట్లు కనబడింది. చేతిలో లాంతరుతో దగ్గరగా వెళ్ళి చూశాడు 'అరుంధతి'.

దూరంగా జరిగాడు 'అమ్మో! ముట్టుకోకూడదు' లేచి ఎటైనా వెళ్ళమని చెప్దామని కేకలు వేశాడు. గట్టిగా పిలిచాడు. ప్రయోజనం లేదు. అరుంధతి పలకలేదు! చుట్టు ప్రక్కల వాళ్ళని పిల్చి చూపించాడు. అందరూ ముక్కున వేలేసుకున్నారు. అరుంధతి చనిపోయింది.

గుణ్ణపు వాత మన్నారు! కడుపులో బిడ్డ అడ్డం తిరిగిందన్నారు కొందరు. విషయం తల్లిదండ్రులకు తెలియజేశారు. వచ్చి చూశారు ప్రేక్షకుల్లా వారు కూడా! వారిద్దరికీ, తిట్లు, శాపనార్థాలు, తప్ప లేదు!

కాలయాపన లేకుండా జరుగవల్సింది చూడమని సలహా ఇచ్చారు కొందరు. దేవుని గుడిలో ఒక గర్భవతి చనిపోవడం ఊరికి అరిష్టం చుట్టుకుంటుందన్నారు పెద్దలు.

అంత్యక్రియలు జరిపించేందుకు సహాయం చేయమని కోరారు రామశాస్త్రిగారు. నిరాకరించారు గ్రామస్థులు.

'గర్భవతిగా చనిపోయింది' కాబట్టి దహనం చేయడానికి వీల్లేదన్నారు కొంతమంది పూజ్యులు! పూడ్చడానికి కూడా వీల్లేదని కొంతమంది పండితుల ఉవాచ! విషయం వివాదమైంది.

"మరిప్పుడు ఏం చేయమంటారు?" అడిగారు రామశాస్త్రిగారి దంపతులు!

విచ్చలవిడిగా తిరిగే అనసూయ, మనషులతో వేగలేక భగవంతుణ్ని పట్టుకుని పూజించే రామశాస్త్రిగారి మీద వారందరికీ కోపం వచ్చింది. "కూతురు కూడా తిరిగినా! తెలియని తనంతో మోసగింపబడి, గర్భిణిగా తిరిగి వస్తే ఆదరించవల్సిన తల్లిదండ్రులు బయటకు తరిమారు! ఏం! నీ స్వేచ్ఛకు అడ్డు వస్తుందని దాన్ని ఇంట్లో ఉండనివ్వలేదా?" అనడిగారు ఆడంగులు అనసూయను.

"కూతురు కంటే చెడిపోయిన దాన్ని ఇంట్లోనే

# అరుంధతి

(35వ పేజీ తరువాయి)

ఉంచుకున్నావు కదా? కూతురు ఎక్కువైపోయిందా నీకు?" అని రామశాస్త్రిగార్ని ఈసడించుకున్నారు.

ఏమయితేనేం! చివరకూ కొందరు సలహా ఇచ్చారు.

ఈ గర్భవతి 'గర్భం నుండి పిండాన్ని' తొలగించి, ఆ తర్వాత దహనం చేయవచ్చు, లేక పూడ్చవచ్చు అని.

ఊర్లో వారి సలహా వినకపోతే వారి ఆగ్రహానికి గురి అవుతామని అలాగే అని ఒప్పుకున్నారు రామశాస్త్రిగారు!

ఊర్లో శవాలను మోసే వాణ్ణి పిలిపించారు! విషయం చెప్పారు. తలా పది రూపాయలు చందా వేసుకుని వాడి చేతుల్లో పెట్టారు.

అంతే కొడవలి వంటి ఆయుధంలో చనిపోయిన అరుంధతి పొట్టను నిలువునా చీల్చాడు.

వెంటనే! గర్భం నుండి శిశువు బయట పడిపోయింది! ఇంకా బ్రతికే ఉంది ఆడపిల్ల! ఆశ్చర్యం. అరుంధతి అంతకు క్రితం ఎప్పుడు కన్ను మూసిందో, తెలియదు. అక్కడ జనం గుమిగూడి మొత్తం గంటకు పైగా అయింది. పిల్ల బ్రతికే ఉందంటే! కొంతమందికి అనుమానం వచ్చింది.

అసలు అరుంధతి చనిపోయిందా? లేదా? గబగబా! నాడి పట్టుకు చూశారు నాటు వైద్యులు! ప్రాణం ఇంకా పోలేదు. కానీ చివరి క్షణాల్లో ఉంది! రామశాస్త్రిగారు, అనసూయ, గబగబా వెళ్ళి అరుంధతిని చేతుల్లోకి తీసుకున్నారు! అమ్మా! అరుంధతీ పిలిచారు బిగ్గరగా!

వారి పిలుపు విన్పించగానే లీలగా ఒకసారి కళ్ళు తెరిచి చూచి, కన్ను మూసింది శాశ్వతంగా అరుంధతి! ఆలోచన లేని పల్లెటూరి మోటు జనం తొందరపాటుతో పెద్ద పొరపాటు జరిగిపోయింది.

కాన్పు నొప్పులు భరించలేక, అరచి, అరచి, సొమ్మశిల్లి స్పృహ లేకుండా ఊపిరి అందడం కష్టంగా ఉన్న స్థితిలో అచేతనంగా పడి ఉన్న అరుంధతి చనిపోయినట్లుగా భ్రమించి వారి అజ్ఞానంతో మూఢాచారాల మూఢత్వంతో పొట్టకోశారు!

దాంతో అప్పటి వరకూ కొట్టు మిట్టాడుతున్న అరుంధతి ప్రాణం కాస్తా, అనంత వాయువుల్లో కల్సిపోయింది.

ఈ సంఘటనతో ఊరి అందరికీ వారి మీద ఉన్న ద్వేషం పోయి సానుభూతి కలిగింది. పిల్లను తీసి అనసూయ ఒడిలో పెట్టారు.

ఊరు ఊరంతా కల్సి ఒక నిండు ప్రాణాన్ని బలి తీసుకున్నట్లయింది. జరిగింది తల్చుకుని అందరూ అశ్రునయనాలతో అరుంధతి శవాన్ని ఊరి బయట శ్మశానంలో దహనం చేయడానికి వెళ్తున్నారు.

అంత్యక్రియలు ముగిశాయి.

తిట్లు, శాపనార్థాలు, అత్యంత ఉత్కంఠ భరితమైన, విపత్కరమైన సంఘటనతో అరుంధతి కడుపున తల్లి ప్రాణం కూడా పోసుకుని, ఆ దేవాలయం అరుగు మీద దేవుని సన్నిధిలో జన్మించిన ఆ పసికందు, దినదిన ప్రవర్ధమానమై పెరిగి, తాతగారైన రామశాస్త్రిగారి కంటే దైవభక్తి కలిగి మంచితనంతో మలినం లేకుండా బ్రతికింది.

ఆ రోజు రామశాస్త్రిగారి నోటి వెంట వినపడ్డ పూజా మంత్రాలు ఈ రోజు అరుంధతి కూతురు నోటి వెంట వినపడుతున్నాయి. "లక్ష్మీం క్షీర సముద్రరాజ తనయాం.....

